# జగన్ వాయిస్ మారుతోందా...

విశాఖపట్టణం, మే 09, రాయలసీమ సమయం ప్రతినిధి : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. వైసీపీ అధినేత.. ప్రస్తుతం ఏపీ సీఎం.. నిజానికి ఆయన క్యాంపెయిన్ స్టైల్‌ని అబ్జర్వ్ చూస్తే.. ఓ దూకుడు కనిపిస్తుంది. విపక్షాలపై విరుచుకుపడుతూ.. ఎవరేమన్నా డోంట్ కేర్ అన్నట్టుగా ఉంటుంది ఆయన మాట. బట్ ఆయన ఇప్పుడు కొత్త రాగం ఎత్తుకున్నారు. ఆయన స్టైల్‌కు భిన్నంగా కొత్త వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎందుకిలా అనాల్సి వస్తుంది? దీనికి ఎక్స్‌ప్లనేషన్ కంటే.. మీ చేవులారా మీరే వినండి.. నన్ను పదవిలో ఉండకుండా చేయాలని చూస్తున్నారు. కావాలనే కుట్రలు చేసి పథకాలు ఆపేస్తున్నారు. వీటన్నికంటే హైలేట్ డైలాగ్ ఏంటంటే.. ఎన్నికలు సజావుగా జరుగుతాయని నమ్మకం లేదు. సీఎం జగన్ నోటి నుంచి ఈ మాటను ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేసి ఉండరు. ఎందుకంటే వైనాట్ 175 అంటూ క్లీన్ స్వీప్ చేయాలనుకున్నారు సీఎం జగన్.. అలాంటి ఆయన నోటి నుంచి ఎన్నికల విధానంపై ఎందుకు డౌట్స్ వస్తున్నాయి? ఈ మధ్య కాలంలో ఏమైనా మారిందా? లేదా అంచనాలు ఏమైనా తలకిందులయ్యాయా? లేదంటే కూటమిలో భాగమైన బీజేపీ అంటే కేంద్ర ప్రభుత్వం.. టీడీపీకి ఫేవర్‌గా పనిచేస్తుందని ఫీలవుతున్నారా? అందుకే ఇలాంటి డైలాగ్‌ను వాడారా?వైసీపీ ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ.. జగన్.. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఫలితాలు ఎలా వచ్చినా జూన్ 4 వరకు ఆయనే సీఎం.. అలాంటి వ్యక్తి నోటి నుంచి ఎన్నికల విధానంపై డౌట్స్ రావడం అస్సలు నార్మల్ కాదు. ఇది సింపతి కోసం జగన్ చేస్తున్న పొలిటికల్ స్టంటా? లేక మరేదైనా కారణమా? అయితే జగన్ ఇలా మాట్లాడటానికి కొన్ని రీజన్స్ ఉన్నాయి. అవేంటో చూద్దాం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంది. పేరుకు నేతలు పదవుల్లో ఉన్నా.. అధికారం మొత్తం ఎన్నికల కమిషన్‌దే.. అలాంటి ఈసీకి ఎలాంటి నిర్ణయాలైనా తీసుకునేందుకు అధికారం ఉంది. ఇప్పుడా అధికారాన్ని ఫుల్ ఫ్లెడ్జ్‌గా ఉపయోగిస్తుంది ఏపీలో.. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల నిధులను విడుదల చేయవద్దంది. దీంతో చేయూత, విద్యాదీవేన, రైతు భరోసా పథకాలకు నిధులు ఆగిపోయాయి.నిజానికి ఎన్నికలకు ముందే సీఎం జగన్ వీటికి సంబంధించి బటన్ నొక్కేశారు. కానీ ఈసీ ఇప్పుడు బ్రేక్ వేసింది. నెక్ట్స్.. ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేసింది. ఎలాంటి ఎన్నికల విధులు అప్పగించకూడదని ఆదేశించింది. అంతకుముందు అనేక మంది ఎస్పీలు, డీఎస్పీలు, కలెక్టర్లను బదిలీ చేసింది ఈసీ.. అంతేందుకు అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డిపై కూడా బదిలీ వేటు పడింది. అధికార పార్టీ ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లపై వేటు వేసింది. అధికార దుర్వినియోగం కాకుండా ఎక్కడికక్కడ కట్టడి చేస్తోంది. మొత్తానికి వైసీపీకి అనుకూలంగా ఉన్నారనుకున్న అందరిపై వేటు పడింది..ఈ బదిలీలు.. ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలను చూస్తే.. జగన్ నోటి నుంచి ఈ వ్యాఖ్యలు ఎందుకు వచ్చాయన్నది అర్థమైంది అనే అనుకుంటున్నా.. అంతేకాదు జగన్ మాట తీరు మారడంతో ఇక్కడ కొన్ని అనుమానాలు కూడా వస్తున్నాయి. వైసీపీకి అనుకూలంగా ఉన్న వారందరిపై వరుసగా వేటు పడుతూ వస్తుంది. దీంతో ఆ పార్టీ నేతలకు భయం పట్టుకుందా? ఏదైనా జరగరానిది జరుగుతుందని భయపడుతున్నారా? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.అయితే ఈ సిట్యూవేషన్‌ను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు జగన్.. అధికారులపై టీడీపీ నేతలు వరుసగా ఫిర్యాదు చేస్తున్నారు. అందుకే ఈసీ చర్యలు తీసుకుంటుంది. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ టీడీపీకి ఫుల్ సపోర్ట్ చేస్తుంది. ఆన్ గోయింగ్ పథకాలను ఆపేస్తుంది టీడీపీ పార్టీనే. లబ్ధిదారులకు డబ్బులు అందకుండా టీడీపీ చేస్తోంది. అంటూ ఆరోపణలు చేస్తున్నారు జగన్.. ఎవరి వాదనలు ఎలా ఉన్నా.. ఆరోపణలు ఎన్ని చేసినా.. ఈసీ డెసిషన్ ఫైనల్.. అందులో ఎలాంటి మార్పు లేదు. ఉండదు కూడా.. ఇప్పుడు కోర్టులో పిటిషన్లతో రాజకీయ ప్రయోజనాలు తప్ప.. మరేం ఉండదు. బట్ అటు టీడీపీ, వైసీపీ మధ్య ఈ అంశంపై డైలాగ్ వార్ కంటిన్యూ అవడం పక్కా.. ఇందులో ప్రజలు ఎవరి మాటలను నమ్ముతారు అన్నదే ఇప్పుడు పార్టీల తలరాతలను డిసైడ్ చేస్తుంది.



# రెస్ట్ మోడ్ లోకి మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి




కడప, మే 09, రాయలసీమ సమయం ప్రతినిధి : ఎన్నికల నామినేషన్ల ముందు వరకూ మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి యాక్టివ్ గా కనిపించారు. అధికార వైసీపీని ఓడించాల్సిందేనంటూ ఆయన మీడియా సమావేశాలు పెట్టి మరీ పిలుపు నిచ్చారు. జగన్ ను ఓడించి తీరుతానని శపథం చేశారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో మాత్రం ఆయన సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. డీఎల్ ను ఇప్పుడు ఏ రాజకీయ పార్టీలూ పట్టించుకోలేదు. అసలు ఆయనంటూ ఒకరున్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. డీఎల్ లో రాజకీయంగా ప్రభావం చూపేంత శక్తి తగ్గిందా? లేక ఆయనను పార్టీలోకి తెచ్చుకుని లేనిపోని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని భావిస్తున్నారా? అన్నది మాత్రం అర్థం కాకుండా ఉంది.డీఎల్ రవీంద్రారెడ్డి గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. అయితే ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. ప్రత్యక్ష ఎన్నికల్లో సీటు దక్కకపోయినా కనీసం ఎమ్మెల్సీ సీటు అయినా ఇస్తుందని భావించారు. కానీ వైసీ?పీ అధినాయకత్వం నాలుగేళ్లపాటు ఆయనను పట్టించుకోలేదు. దీంతో ఆయనకు చిర్రెత్తుకొచ్చింది. ఆయన వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడుతూ పార్టీ నుంచి బయటకు వచ్చారు. జగన్ పాలనపై నిప్పులు చెరిగారు. ఆయన టీడీపీలో చేరతారన్న ప్రచారం కూడా కొంతకాలం పాటు జరిగింది. ఆయన ఉండవల్లి వెళ్లి చంద్రబాబును కలిసి పార్టీలో చేరతారని కూడా అన్నారు. కానీ ఆయన వెళ్లలేదు. వీళ్లు పిలవలేదు. దీంతో ఆయనను ఎవరూ పట్టించుకోనట్లయింది. డీఎల్ రవీంద్రారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కీలకమైన నేత. మైదుకూరు నుంచి ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రిగా పనిచేశారు. 2009లో ఆయన చివరి సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితేరాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయంగా తెరమరుగయ్యారు. ఆయన ఇప్పుడు అవుట్ డేటెట్ లీడర్ గానే పార్టీ అధినేతలు భావించే డీఎల్ ను పార్టీలు లైట్ గా తీసుకున్నాయనే భావించాలి. సీనియర్ లీడర్లందరూ ఒక్కొక్కరూ రాజకీయంగా కనుమరుగయి పోతున్నారు. జనరేషన్లు మారిపోయిన సమయంలో సీనియర్లు కూడా తమంతట తాము రాజకీయాల నుంచి తప్పుకోవడమే బెటర్ అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.టీడీపీకి మద్దతు ప్రకటించినా... ఇప్పుడు టీడీపీలో ఆయన పేరు ఎక్కడా వినిపించడం లేదు. దీంతో డీఎల్ రాజకీయం ఇక ముగిసినట్లేనని అనుకోవాల్సి ఉంటుంది. టీడీపీ కూడా పట్టించుకోకపోవడంతో డీఎల్ రాజకీయంగా స్వచ్ఛంద పదవీ విరమణ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఆయన ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మద్దతు ప్రకటించినా పెద్దగా యాక్టివ్ గా లేరు. ఏ పార్టీ డీఎల్ ను చేర్చుకోకపోవడంతోనే ఈ పరిస్థితి తలెత్తింది. అందుకే డీఎల్ ఇప్పుడు మౌనంగా ఉంటున్నారు. భవిష్యత్ లో ఆయన రాజకీయాలకు మరింత దూరం అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే డీఎల్ పేరును ఇక మైదుకూరు నుంచే కాకుండా ఏపీ రాజకీయాల నుంచి పార్టీ నేతలు డిలీట్ చేస్తున్నట్లే కనపడుతుంది.

# కలివిడిగా.. వైఎస్ బంధువులు

కడప, మే 09, రాయలసీమ సమయం ప్రతినిధి : కడప జిల్లాలో వైఎస్ షర్మిలకు విచిత్రమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. వైఎస్ కుటుంబీకులు మాత్రమే కాదు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సన్నిహిత సంబంధాలనున్న వారు ఎవరూ ఆమెకు సహకరించడం లేదని తెలుస్తోంది. షర్మిల కడప పార్లమెంటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగుతున్నారు. అయితే ఆమె ఇటీవల కడపలో పర్యటించినప్పుడు కూడా వైఎస్ సన్నిహితులు, బంధువులు కూడా ఆమె దగ్గరకు కూడా రాలేదని చెబుతున్నారు. అందుకు ప్రధాన కారణం వైఎస్ షర్మిల జగన్ ను వ్యతిరేకించడమేనని అంటున్నారు. పైగా కడప పార్లమెంటు నుంచి పోటీ చేయడం కూడా ఆమె పెద్ద సాహసం చేశారనే చెప్పాలి. కడపలో ఉన్న వైఎస్ కుటుంబానికి దగ్గరగా ఉన్న వారు కూడా ఆమె దగ్గరకు రావడానికి కూడా ఇష్టపడటం లేదని తెలిసింది. . అది చూసిన వైఎస్ షర్మిల ఒకింత షాక్ కు గురయినట్లు తెలిసింది. గతంలో తాను కడప వచ్చినప్పుడు తన వెంట వచ్చి తనతో పాటు ఉండే కొందరు కుటుంబ సభ్యులు కూడా ఈసారి మాత్రం పూర్తిగా పక్కన పెట్టేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును సీ?బీఐ ఛార్జిషీటులో నమోదు చేసిన కాంగ్రెస్ లో చేరడం వైఎస్ షర్మిల చేసిన తప్పిదమని వారు నేరుగానే చెబుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల్లో ఎక్కువ మంది ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పై నేరుగా విమర్శలు చేయడాన్ని కూడా వారు అంగీకరించడం లేదు. జగన్ వైఎస్ కుటుంబీకులతో పాటు ఆయనకు సన్నిహితంగా ఉన్న వారిని ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆప్యాయంగా పలకరిస్తూ ఉండటం ఇందుకు మరొక కారణంగా చెబుతున్నారు.వైఎస్ షర్మిలకు దూరంగా ఉండటానికి మరో ప్రధాన కారణం.. జగన్ ఇక్కడ లేకున్నా ఆయన తన తరుపున నియమించిన వారు తమ బాగోగులు చూసుకుంటారంటున్నారు. కానీ షర్మిల గెలిచినా, ఓడినా కూడా తమకు అందుబాటులో ఉండరని, ఆమె హైదరాబాద్ కు వెళతారని, ఇక్కడ తమకు అండగా ఉండే వారెవరని వారు నేరుగానే ప్రశ్నిస్తున్నారని తెలిసింది. అందుకే షర్మిల వచ్చిన వైఎస్ కుమార్తెగా ఆమెను దగ్గరకు తీయాల్సిన సమయంలో ముఖం చాటేస్తున్నారని కొందరు చెబుతున్నారు. షర్మిలతో తాము మాట్లాడినట్లు జగన్ కు తెలిస్తే తాము ఎక్కడ దూరమవుతామోనన్న ఆందోళన వారిలో స్పష్టంగా కనిపిస్తుందని షర్మిల వెంట తిరిగే వారే అభిప్రాయపడుతున్నారు. వైఎస్ షర్మిల నామినేషన్ వేసిన సందర్భంలో కూడా వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత మినహాయించి దగ్గర బంధువులు ఎవరూ ఆమె వెంట లేకోవడాన్ని కొందరు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. కొందరిని నామినేషన్ పత్రాలపై ప్రతిపాదన సంతకాలు చేయాలన్నా దగ్గర బంధువులు కూడా ససేమిరా అన్నారంటే ఎంత దూరం పెడుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చంటున్నారు. దీంతో పాటు తాజాగా తనకు ప్రధాన ఏజెంట్ గా ఉండాలని కడపలోని తమ కుటుంబంలోని ఒక ముఖ్య వ్యక్తిని వైఎస్ షర్మిల సంప్రదించినా సున్నితంగా తిరస్కరించారని తెలిసింది. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు మాత్రమే వైఎస్ షర్మిల వెంట ఉంటున్నారు. దీంతోనే కడపలో వైఎస్ షర్మిల ఎంత దూరమయ్యారో ఇంతకంటే వేరే చెప్పాల్సిన పనిలేదు. అందుకే విజయమ్మ కూడా ఇక్కడ ఉండలేక అమెరికా వెళ్లారంటున్నారు.

# ఓటు పిలుస్తోంది.. రారండోయ్



మోర్తాడ్: రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలకు మరో నాలుగు రోజులే ఉంది. ఈ నెల 13వ తేదీన పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు అభ్యర్థుల ప్రచారం ముగింపు దశకు వచ్చింది. ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధం ఓటు మాత్రమేనని, ఈ విషయాన్ని మర్చిపోకుండా హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికార యంత్రాంగం స్వీప్ ఆధ్వర్యంలో 2కె, 5కె రన్ కార్యక్రమాలు, ఓటరు అవగాహన ర్యాలీలు, మహిళా సంఘాలకు ముగ్గుల పోటీలు, కరపత్రాల ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పించింది. ఇక మిగిలింది ఓటర్ల వంతే.. ఎక్కడున్నా పోలింగ్‌కేంద్రం బాట పట్టి వజ్రాయుధాన్ని వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని గెలిపించి తీరాలి.విద్యాసంస్థలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. మండే ఎండల్లో చల్లని ప్రదేశాలకు విహారయాత్రలకు వెళ్లడం కొందరి అలవాటు. అయితే 13వ తేదీ సోమవారం పోలింగ్ సందర్భంగా సెలవు కాగా దానికి ముందు రెండో శనివారం, ఆదివారం సాధారణ సెలవు. వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయని ఇంటిల్లిపాదీ ఎక్కడికైనా వెళ్లాలనుకుంటే జీవితంలో విలువైన క్షణాలను కోల్పోయి మంచి భవిష్యత్తును ఇచ్చే నాయకుడిని కోల్పోయిన వారమవుతాం. ఎక్కడున్నా ఓటేయడానికే సెలవిచ్చారని గుర్తుంచుకోవాలి. పోలింగ్‌కు ఒకరోజు ముందు అంటే ఆదివారమే స్వస్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలి.దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది. ఉద్యోగ, ఉపాధి కోసం చాలా మంది స్వస్థలాలకు దూరంగా పట్టణ, నగర ప్రాంతాలకు వెళ్లి ఉంటారు. ఈసారి పోలింగ్‌కు ముందురోజు కూడా సెలవు వస్తున్నందున సొంత ప్రాంతాలకు చేరుకుంటే సొంత ప్రాంతంలో ఉపాధి కల్పించేనాయకుడిని ఎన్నుకోవచ్చు. ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వెళ్లే బాధ తప్పుతుంది ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లాలంటే భయం వేస్తోంది. ఈక్రమంలో పోలింగ్ కూడా అగ్ని పరీక్షగా మారింది. భానుడి ప్రతాపాన్ని గుర్తించిన ఎన్నికల సంఘం పోలింగ్ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడిగించింది. ఇది వృద్ధులు, మహిళలకు అనుకూలంగా ఉంటుంది. కుటుంబ సభ్యులంతా ఉదయం 7 గంటల నుంచి 11 గంటల లోపే ఓటు వేసి రావడం ద్వారా ఎండదెబ్బ బారిన పడకుండా ఉంటాము. అలాగే ఉదయం వీలుపడని వారు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

# గుంటూరులో ఫ్యాక్షన్ దారుణాలు

గుంటూరు, మే 09, రాయలసీమ సమయం ప్రతినిధి : ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు పేరు చెప్పనక్కర్లేదు. పౌరుషానికి కేరాఫ్‌గా చెబుతారు. మాచర్ల పేరు చెబుతే చాలా ఫ్యాక్షన్ దారుణాలు గుర్తు కొస్తాయి. ఇదంతా ఒకప్పటి మాట? ఇప్పుడూ అక్కడక్కడ ఉన్నాయనుకోండి. కాకపోతే మునుపటి మాదిరిగా లేవన్నది స్థానికులు చెబుతున్నమాట. అక్కడి రాజకీయాల గురించి చెప్పనక్కర్లేదు. రావణ కాష్టంలా భగభగమంటాయి.అసలు విషయానికి కొద్దాం. బుధవారం రాత్రి మాచర్ల నియోజకవర్గంలోని శిరిగిరిపాడు గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భార్య రమా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మరి ఏం జరిగిందో తెలీదుగానీ టీడీపీ కేడర్ రాళ్ల దాడిలో ఆమెకు గాయాలయ్యాయి. ఈ విషయం తెలియగానే వైసీపీ కేడర్ అలర్టయ్యింది. వెంటనే పిన్నెల్లి మద్దతుదారులు మాచర్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు.


**ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్)
**రిజిస్టర్డ్ ఆఫీసు:** ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి - 400 098.
**సిఐఎన్ నం:** L67120MH2008PLC181833
**బ్రాంచ్ ఆఫీస్:** విజయవాడ

L&T Finance

## తనఖాగా ఉంచిన ఆస్తి విక్రయానికి బహిరంగ వేలం

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002లోని 54) అమలు కింద మరియు సదరు చట్టం కింద దఖలైన అధికారాలను వినియోగించుకుని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తన బకాయిలను మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు తదితర వాటిని రికవరీ చేసేందుకు ఈ కింది ఆస్తిని "**ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన**" మరియు "**ఏ స్థితిలో ఉన్నది ఆ స్థితి**"లో "**బహిరంగ వేలం**" ద్వారా వేలం నిర్వహిస్తున్నారు.

| రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు | సెక్యూరిటీగా ఉంచిన ఆస్తి | లోన్ అకౌంట్ నంబరు | భౌతిక స్వాధీనం చేసుకోవడమైనది | ధరావతు సొమ్ము ఆర్‌పిలో 10% లేదా ఎక్కువ (రెల్లో) | 06.05.2024 నాటికి చెల్లించవలసివున్న మొత్తం బకాయి | రిజర్వు ధర (రెల్లో) | తనిఖీ తేదీ | వేలం తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. సిహెచ్ వి పి ప్రసాద్ సంకా<br>2. సంకా అరుణ<br>3. మెస్సర్స్ లలిత ట్రేడర్స్ (తన యజమాని సిహెచ్ వి పి ప్రసాద్ సంకా ద్వారా) | షెడ్యూలు-I<br>షెడ్యూలు-ఎ<br>డోర్ నం. 76-16-36/1, విజయవాడ, కృష్ణా జిల్లా మరియు విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీస్ హద్దుల లోపల, విజయవాడ జిల్లాలో గల ఆర్.ఎస్ నంబర్లు 25/1బి గల 5979.20 చదరపు మీటర్లకు సమానమైన 7,151.04 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థిరాస్తి మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:<br>ఐటమ్ నం. 1 (విస్తీర్ణం 7,027.09 చదరపు గజాలకు హద్దులు).<br>సరిహద్దులు: తూర్పు - ఐటమ్ నం. 2 ప్రాపర్టీ కొంత మేరకు మరియు అబ్దుల్ కరీమ్ మరియు ఎం.వి.రమణకి చెందిన ప్రాపర్టీ కొంత మేరకు; దక్షిణం - మహమ్మద్ ఇస్మాయిల్‌కి చెందిన ప్రాపర్టీ; పశ్చిమం - మహమ్మద్ అబ్దుల్ అలీమ్‌కి చెందిన ప్రాపర్టీ; ఉత్తరం - మహమ్మద్ అబ్దుల్ నబీకి చెందిన ప్రాపర్టీ<br>పైన ఇవ్వబడిన మొత్తం విస్తీర్ణంలో, అవిభాజక మరియు అనిర్దిష్టమైన 38.21 చదరపు గజాలు లేదా 31.95 చ.మీ. షెడ్యూలు-బి పైన తెలియజేసిన మొత్తం భూమిలో నిర్మించిన "ఎవిఎస్‌ఆర్ ఎస్‌కెకెవై కోర్ట్సు" అనే అపార్టుమెంట్, దీనిలో మూడవ అంతస్తులో ఫ్లాట్ నం. 312, ఉత్తర దిక్కు మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:<br>సరిహద్దులు: తూర్పు - ఓపెన్ టు స్కై; దక్షిణం - ఓపెన్ టు స్కై; పశ్చిమం - ఓపెన్ టు స్కై; ఉత్తరం - కామన్ కారిడార్<br>పైన ఇవ్వబడిన హద్దుల మధ్యలో సెమీ ఫర్నిష్డ్ ఫ్లాట్ విస్తీర్ణం 1794 చ.అ. (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) మరియు అన్ని సదుపాయాలతో పోడియం I లేదా IIలో అదనపు 100 చ.అ కారు పార్కింగ్ మరియు అందులో ఉన్న ఈజ్‌మెంటరీ హక్కులన్నిటితో) | VJWHL170 00056 & VJWHL170 00065 | 12 ఏప్రిల్ 2024 | ₹4,41,324/- | ₹51,25,927.34 /- | ₹44,13,240 /- | అన్ని పని దినాలలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.30 వరకు ముందస్తు నియామకంతో | 14-06-2024 న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు |

### బహిరంగ వేలం నియమ నిబంధనలు

1. ఇ-వేలం అమ్మకాలు అధికారిత ఆఫీసర్ ద్వారా ఆన్‌లైన్‌లో https://sarfaesi.E-auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం ఎయిడ్ మరియు పబ్లిక్ ఇ-వేలం విధానం ద్వారా నిర్వహిస్తున్నారు.
2. ఇక్కడ పైన వివరించిన తేదీ మరియు సమయంలో బహిరంగ ఇ-వేలం నిర్వహించబడుతుంది, పైన పేర్కొన్న సెక్యూరిటీగా ఉంచిన ఆస్తిని "**ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన**" మరియు "**ఏది ఉంటే అదే**" **స్థితిలో విక్రయించబడుతుంది**.
3. బహిరంగ ఇ-వేలంలో పాల్గొనాలంటే, కొనుగోలుదారులు/బిడ్డర్లు పాన్ కార్డు, ఒకవేళ కంపెనీ అయితే బోర్డు తీర్మానాల మరియు చిరునామా ధృవీకరణ కాపీలతో పాటు సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధరలో 10% మొత్తాన్ని రిఫండబుల్ ధరావతు సొమ్ము చెల్లింపు వివరాలను **13/06/2024** లోపు సమర్పించాలి.
4. బహిరంగ ఇ-వేలంలో సఫలం కాని మిగతా బిడ్డర్లందరి ఇఎండిని బహిరంగ ఇ-వేలం ముగిసిన 7 రోజుల లోపు ఎల్‌టిఎఫ్‌ఎఫ్ రిఫండ్ చేస్తుంది. ఇఎండికి వడ్డీ చెల్లించబడదు.
5. సఫలమైన కొనుగోలుదారు/బిడ్డరు తన/దాని ఆఫర్‌లో 25% (ఇఎండితో కలుపుకొని) మొత్తాన్ని ముంబయిలో చెల్లించేలా "ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో డి.డి./పి.ఒ. రూపంలో **14/06/2024**న 18.00 గంటలకు లేదా ముందుగా, అంటే ఇ-వేలం రోజున లేదా మరుసటి రోజున, అనగా **15/06/2024**న డిపాజిట్ చేయాలి, ఈ డిపాజిట్‌ని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్‌తో ధృవీకరించుకోవాలి, ఈ విషయంలో విఫలమైతే, వేలం విఫలమైనట్లుగా భావించబడుతుంది మరియు సఫలమైన సదరు బిడ్డరు యొక్క ఇఎండి జప్తు చేయబడుతుంది. చెల్లించవలసిన మిగతా సొమ్ము, అనగా కొనుగోలు ధరలో 75% మొత్తాన్ని కొనుగోలుదారు స్థిరాస్తి విక్రయం ధృవీకరించబడిన తేదీ నుంచి పదిహేనవ రోజున లేదా చట్టంలోని నిబంధనల ప్రకారం పొడిగించిన వ్యవధి లోపు ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాలి.
6. ఈ ఆస్తిని సందర్శించేందుకు లేదా మరింత సమాచారం కోసం, ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి "**పేరు - పి. బ్రహ్మానందం, సంప్రదింపు నం. 9959009966, ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, #టి 19 టవర్స్, ఎంజి రోడ్డు, రాణిగంజ్, హైదరాబాద్ - 500003 మరియు సంతోష్ తివారి, సంప్రదింపు నం. 9920490126, ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ - ఆఫీస్: 6 వ అంతస్తు, బృందావన్ బిల్డింగ్, ఫ్లాట్ నం.177, కలీనా, సిఎస్‌టి రోడ్, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయ్ - 400098.**" ఇ-వేలంలో ఏ దశలోనైనా, అధీకృత అధికారి బిడ్/ఆఫర్‌ని స్వీకరించవచ్చు/ తిరస్కరించవచ్చు/ మార్చవచ్చు/ రద్దుచేయవచ్చు లేదా కారణం ఏదీ ఇవ్వకుండానే మరియు ముందుగా నోటీసు ఏదీ ఇవ్వకుండానే వేలంని వాయిదావేయవచ్చు.
7. వర్తించే చట్టం ప్రకారం ఆస్తిని అతని/ఆమె/సంస్థ పేరుతో కన్వే/డెలివర్ చేయడానికి చెల్లించవలసివున్న చట్టబద్ధ బకాయిలు, పన్నులు, ఫీజు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తదితర వాటిని కొనుగోలుదార/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది.
8. సదరు బకాయిలు చెల్లించవలసిన బాధ్యత ఉన్న రుణగ్రహీత/గ్యారంటార్లు ఈ విక్రయ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8 (6) కింద నోటీసుగా పరిగణించవలెను.
9. పైన తెలియజేసిన బకాయిలను పూర్తిగా సదరు ఇ-వేలం తేదీకి ముందుగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా కోరడమైనది. సదరు బకాయిలు చెల్లించడంలో విఫలమైన పక్షంలో సర్ఫేసి చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం ఆస్తిని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ విక్రయిస్తుంది.
10. ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి ముందుగా రాతపూర్వకంగా సమ్మతి తీసుకోకుండా నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం, లీజు లేదా ఇతర రూపంలో బదిలీ చేయకుండా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా నిలువరించడమైనది.

**తేదీ**: 10.05.2024
**స్థలం**: విజయవాడ

సంతకంచేసినవారు
**అధీకృత అధికారి**
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ తరపున